
5

జిఎస్టీ సంస్కరణలు స్వాగతిస్తూ అసెంబ్లీ తీర్మానం


అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..



WANTED రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్

Cell:9701249103



సంపుటి - 2 సంచిక - 166 శుక్రవారం19 సెప్టెంబర్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts


# ఇదేమి వాన

ఏకధాటిగా కుంభవృష్టి

## రికార్డు స్థాయిలో వర్షం.. హైదరాబాద్అతలాకుతలం

- జల దిగ్బంధంలో పలుప్రాంతాలు
- నీటి ప్రవాహంలోకొట్టుకుపోయి ఓ వ్యక్తి మృతి
- జనజీవనం అస్తవ్యస్తం
- నగరమంతటాఏరులై పారిన వరద నీరు
- ట్రాఫిక్‌జామ్లలతో నరకం అనుభవించిన నగరవాసులు
- 24 గంటలూ అందుబాటులో ఉండండి
- ఢిల్లీ నుంచి అధికారులకు సీఎం రేవంత్ ఆదేశాలు
- 24 గంటల్లోనే రెండు దఫాలుగా వర్ష బీభత్సం..
- కోలుకోని జనం
- ఉరుములు, పిడుగులతో భయానక స్థితి
- వర్షం ముప్పు తప్పలేదనివాతావరణ శాఖ హెచ్చరిక
- రంగంలోకి ఎన్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్
- వరద ప్రాంతాల్లో హైడ్రా కమిషనర్ రంగనాధ్ పర్యటన



**సెప్టెంబర్18(జర్నలిస్ట్ వార్త):** :హైదరాబాద్ మహా నగరాన్ని వరుణుడు వదలకుండా వెంటాడుతున్నాడు. గత రాత్రి కురిసిన భారీ వర్షం మరువకముందే గురువారం సాయంత్రం మరోసారి విరుచుకుపడ్డాడు. ముషీరాబాద్‌లో ఏకంగా 18.45 సెం.మీ.ల వర్షం కురవగా సికింద్రాబాద్‌లో 14.68సెం.మీ.లు. శేరిలింగంపల్లిలో 14.48 సెం.మీ.లు, మారేడుపల్లిలో 14.05 సెం.మీ.లు, హిమాయత్‌నగర్ లో 12.83సెం.మీ.లు, ఖైరతాబాద్‌లో 12.50 సెం.మీ.లు, గచ్చిబౌలిలో 12.35సెం.మీ.లు,బేగంపేట్ ,శ్రీనగర్‌లలో 11 సెం.మీ.ల వ ర్షం కురిసినట్టు వాతావరణ శాఖ వెల్లడించింది.




## ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌తో ఓట్ల తొలగింపు

- ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌తో ఓట్ల తొలగింపు
- ఇతర రాష్ట్రాల ఫోన్లు ఉపయోగింపు
- ఒక రాష్ట్రం తరవాత మరో రాష్ట్రం
- పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాహుల్ వివరణ

**న్యూఢిల్లీసెప్టెంబర్18(జర్నలిస్ట్ వార్త):** కేంద్ర ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరోసారి తీవ్ర ఆరోపణలు చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీకి పట్టున్న ప్రాంతాల నుంచి ఓట్లను తొలగించారని విమర్శించారు. రాష్ట్రం వెలుపలి నుంచి నకిలీ లాగిన్లు, ఫోన్ నంబర్లను ఉపయోగించి ఓటర్ ఐడీలను తొలగించినట్లు వ్యాఖ్యానించారు. సాఫ్ట్‌వేర్‌ను వినియోగించి కేంద్రీకృత పద్ధతిలో ఈ చర్యలకు పాల్పడినట్లు ఆరోపించారు. ఈ మేరకు దిల్లీలో మీడియా సమావేశంలో ఆరోపణలు చేశారు. ఓట్ల తొలగింపు అంతామిగతాది 2లో...

## దసరా ప్రయాణికులకు శుభవార్త

### 7,754 స్పెషల్ బస్సులను నడపనున్న ఆర్టీసి




**హైదరాబాదసెప్టెంబర్18(జర్నలిస్ట్ వార్త):** దసరా, బతుకమ్మ పండుగల సీజన్ సమీపిస్తుండటంతో, సొంత గ్రామాలకు వెళ్లే ప్రయాణికుల కోసం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకుని అదనపు సర్వీసులను నడపాలని నిర్ణయించింది.మిగతాది 2లో...

## ఎపి లిక్కర్ స్కామ్ కేసులో ఇడి దాడులు

### ఏకకాలంలో 20 చోట్ల పెద్ద ఎత్తున తనిఖీలు

### సిట్నివేదిక ఆధారంగా రంగంలోకి ఇడి





**అమరావతిసెప్టెంబర్18(జర్నలిస్ట్ వార్త):**రూ.3,500 కోట్ల విలువైన ఏపీ లిక్కర్ స్కామ్ అంశంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. తెలంగాణ, ఏపీ, తమిళనాడు, కర్ణాటక, దిల్లీలో ఈడీ తనిఖీలు చేపట్టింది. మద్యం కుంభకోణం కేసులో నిందితుల సంస్థలు, కార్యాలయాల్లో అధికారులు సోదాలు చేశారు. 5 రాష్ట్రాల్లోని 20 ప్రాంతాల్లో ఈ సోదాలు జరిగాయి. .మిగతాది 2లో...

## ముందు మీ ఇల్లు చక్కదిద్దుకోండి..

### కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి హితవు



2లో.

- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో
- సత్తా చూపాలని బీఆర్ఎస్‌కు సవాల్
- పదేళ్లలో పేదలకు ఇళ్లు కట్టడంలో బీఆర్ఎస్ విఫలమైందని ఆరోపణ
- కాళేశ్వరం లాంటి ప్రాజెక్టుల కమీషన్లకే పరిమితమయ్యారని విమర్శ

## స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది

- యూరియా వైఫల్యం కేంద్రానిది
- ప్రభుత్వంపై బురదజల్లుతున్న బిఆర్ఎస్
- మండిపడ్డట్ట మంత్రి సీతక్క



**ఖమ్మంసెప్టెంబర్18(జర్నలిస్ట్ వార్త):** ప్రజల సంక్షేమం, అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా, వైరా మున్సిపాలిటీలో పర్యటించిన మంత్రి సీతక్క మాట్లాడుతూ, రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ పార్టీ విమర్శలు చేసి బదనాం చేస్తోందని ఆరోపించారు.

## సిఎంతో బ్రిటిష్ హైకమిషనర్ లిండీ భేటీ


### తెలంగాణ విద్యార్థులకు సహకారం ఇస్తామని హామీ

**హైదరాబాద్, సెప్టెంబర్18(జర్నలిస్ట్ వార్త):**భారత బ్రిటిష్ హైకమిషనర్ లిండీ కామెరాన్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం జూబ్లీహిల్స్ నివాసంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా యూకే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే చెవెనింగ్ స్కాలర్ షిప్ కో-ఫండింగ్ ప్రాతిపదికన తెలంగాణ మెరిట్ విద్యార్థులకు అందించేందుకు
మిగతాది 2లో...



## ఇంజినీరింగ్ ఫీజుల పెంపు!

- ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచే అమలు
- ఈనెలలోనే ఖరారయ్యే అవకాశం
- చివరిదశకు టీఏఎఫ్ఆర్సీ కసరత్తు
- 22 లేదా 24న ప్రభుత్వానికి నివేదిక
- హైకోర్టులో కౌంటర్‌దాఖలు చేయనున్న విద్యాశాఖ



2లో.

అనుక్షణం ప్రజల పక్షం RNI NO: TELTEL/2023/87607
జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక..



# తల్లిదండ్రులు పిల్లలను చదువుతోపాటు క్రీడల్లో ప్రోత్సహించాలి.

## -ఏఎంసి చైర్మన్ నరుకుడు వెంకటయ్య



**వర్ధన్నపేట/సెప్టెంబర్18(జర్నలిస్ట్ వార్త):** తల్లిదండ్రులు పిల్లలను చదువుతోపాటు క్రీడల్లో ప్రోత్సహించాలనిఏఎంసి చైర్మన్ నరుకుడు వెంకటయ్య అన్నారు.వర్ధన్నపేట మండలం, ఉప్పరపల్లి జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల ప్రాంగణంలో వర్ధన్నపేట, రాయపర్తి,పర్వతగిరి మండలాలకు సంబంధించిన వర్ధన్నపేట జోనల్ క్రీడా పోటీలు గురువారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి.ఈ క్రీడా పోటిలను వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. వర్ధన్నపేట జోనల్ స్థాయి క్రీడా పోటీలలో భాగంగా ఖో-ఖో, వాలీబాల్,కబడ్డీ క్రీడలకు సంబంధించి అండర్ 17,14 క్రీడాకారులకు క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుంది. క్రీడల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ నరుకుడు వెంకటయ్య క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూక్రీడల ప్రాముఖ్యతను, ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించాల్సిన అవసరాన్ని క్రీడాకారులకు తెలియజేశారు. క్రీడల ద్వారా శారీరక దారుఢ్యత పెరగడంతో పాటు మానసిక వికాసం, వ్యక్తిత్వ వికాసం కలుగుతాయని అన్నారు. క్రీడలలో గెలుపోటములు సహజమేనని, క్రీడాస్ఫూర్తితో పాల్గొనాలని క్రీడాకారులకు సూచించారు.

శరీర దారుఢ్యం, మానసిక వికాసం కోసం క్రీడలు అవసరమని తెలిపారు. బాల్యం నుంచే క్రీడలపై ఆసక్తి చూపడం, నైపుణ్యాలను పెంపొందించుకోవడం గురించి వివరించారు. విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే చదువుతోపాటు క్రీడల్లో సైతం రాణించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో గౌరవం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తూ క్రీడలలో రాణించిన క్రీడాకారులను అనేక విధాలుగా ప్రోత్సహిస్తుందని తెలిపారు. పర్వతగిరి మండలం కల్లెడ గ్రామానికి చెందిన దీప్తి జీవాంజి అనే ఒక మానసిక దివ్యాంగురాలు గత సంవత్సరం ప్యారిస్ లో జరిగిన పారా ఒలంపిక్స్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాణించినందుకుగాను మన ఎమ్మెల్యే

కె ఆర్ నాగరాజు దీప్తి జీవాంజిని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దకు తీసుకువెళ్లగా దీప్తి జీవాంజికి ప్రోత్సాహకంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున వరంగల్లో



300 గజాల ఇల్లు జాగా, గ్రూప్ టు ఉద్యోగం క్యాష్ ప్రైజ్ మనీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ ప్పించిన విషయాన్ని గుర్తు చేశారు.ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యం యాదవ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు పోషాల వెంకన్నగౌడ్,కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాంపెల్లి యాదగిరి,ఉప్పరపెల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు దాడి రాజు తదితరులు పాల్గొన్నారు.

# పేరువంచ లో ఉచిత చేతి పంపు ఏర్పాటు

## -సిడిఎ కార్యదర్శి ఏఐసీసీ రాష్ట్ర అధ్యక్షుడు రెవ ఎనోష్ కుమార్.



**కల్లూరు/సెప్టెంబర్18(జర్నలిస్ట్ వార్త):** మండల పరిధిలో పేరువంచ గ్రామం యస్టీఆర్ కాలనీలో సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ సంస్థ ఆధ్వర్యంలో 80వేల రూపాయలతో ఏర్పటుచేసిన మంచినీటి చేతిపంపును గురువారం సిడిఏ కార్యదర్శి,ఏఐసిసి రాష్ట్ర అధ్యక్షులు ఏనోష్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు కొన్ని సంవత్సరాలుగా మంచినీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నామని స్థానికలు తాళ్ళూరి సుమన్ తెలియజేయటం జరిగిందన్నారు. ప్రజలు త్రాగు నీటి కోసం ఇబ్బందులు పడుతున్న విషయం తెలిసిన వెంటనే స్పందించి సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ సంస్థ ద్వారా 80వేల రూపాయల విలువగల ఉచిత చేతిపంపును ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.మండల పరిసర ప్రాంతాల్లో ప్రజల దాహార్తిని తీర్చేందుకుగాను ప్రజలు ఇబ్బందులు పడుతున్న చోట గుర్తించి వారి అవసరాలకు అనుగుణంగా ఉచితంగా చేతిపంపులను వేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ,పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గ్రామస్తులతో కలిసి వారిని పూల మాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించిన సుమన్.ఈ కార్యక్రమంలో మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు,వాసం వరయ్య, వాసం తిరుపతి రావు,తాళ్ళూరి సుందర్ రావు,కోట విశ్వనాథం,కోట నగేష్, వాసం వీరాస్వామి,తాళ్ళూరి నాగమణి, మంచాల అపరాంజ్యం,వాసం మరియమ్మ,వాసం సీతారాములు,ఇడుపుల పాటి మరియమ్మ,మంచాల నరసమ్మ,కోట కుమారి,కొంగల జ్యోతి, గొల్లమండల సునీత, మంచాల యెశోద,వాసం రాము, వాసం ఆదర్స్ బాబు,పెద్దలు,మహిళలు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడులు



**తల్లాడ/సెప్టెంబర్18(జర్నలిస్ట్ వార్త):** నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయ కళాశాల, అశ్వారావుపేట అసోసియేట్ డీన్, డా.జె. హేమంత కుమార్. రవి కుమార్, డా.శిరీష సూచించారు. ఇటీవల ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం యూనివర్సిటీ ద్వారా పంపిణీ చేసిన డబ్ల్యూ జిఎల్ 44, సిద్ధి వరినీ క్షేత్ర సందర్శనను గురువారం వ్యవసాయ అధికారి .తాజుద్దీన్ , ఎఈవో త్రివేణి లతో కలిసి పరిశీలించారు. అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు అధిక దిగుబడుల కోసం మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలి అని, శాస్త్రవేత్తల సిఫార్సు మేరకు నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలని తద్వారా తక్కువ పెట్టుబడి తో అధిక దిగుబడులు సాధ్యం అవుతాయని అన్నారు. వరిలో ఆశిస్తున్న బాక్టీరియా ఆకు ఎండు తెగులు నివారణ కోసం ప్లాంటోమైసిన్ 40 గ్రాములు ఎకరానికి పిచికారి చేయాలని, తాత్కాలికంగా నత్రజని సంబంధిత ఎరువులు వేయడం ఆపాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులు కళ్యాణపు వెంకటేశ్వర్లు, షేక్ మైనుద్దీన్ పాల్గొన్నారు.

# ఆపరేషన్ సిందూర్ పై వ్యాస రచన పోటీలు



**సత్తుపల్లి/సెప్టెంబర్18(జర్నలిస్ట్ వార్త):** ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకొని సేవా పక్షంలో భాగంగా గురువారం సత్తుపల్లి రూరల్ మండలంలో కాకర్లపల్లి గంగారం, తుమ్మూరుబీ రేజర్ల గ్రామాలలో విద్యార్థిని, విద్యార్థులకు మండల అధ్యక్షులు సాలి శివకృష్ణ ఆధ్వర్యంలో ఆపరేషన్ సింధూర్ అంశం పై వ్యాసరచన,చిత్రలేఖన పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వేముల లక్ష్మీనారాయణ, అధికార ప్రతినిధి పడిగల మధుసూదన్ రావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు రహమతుల్లా, బీజేవైఎం జిల్లా కార్యదర్శి సురేందర్ రెడ్డి, మండలఉపాధ్యక్షులు కృష్ణస్వామి, సీనియర్ నాయకులు సత్యనారాయణ రెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత

## -బిజెపి ఆధ్వర్యంలో స్వచ్ భారత్



**స్టేషన్ ఘన్పూర్/సెప్టెంబర్18 (జర్నలిస్ట్ వార్త) :** పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత అని ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల అధ్యక్షుడు గంటే ఉపేందర్ యాదవ్ అన్నా రు.చిల్పూర్ మండలం చిన్నపెండ్యాల గ్రామంలోని ఎల్లమ్మ గుడి ఆవరణలో స్వచ్ భారత్ కార్యక్రమంలో భాగంగా బీజేపీ చిల్పూర్ మండల కమిటీ ఆధ్వర్యం లో పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. ఈ సందర్భం గా మండల అధ్యక్షుడు గంటే ఉపేందర్ యాదవ్ మాట్లాడుతూ దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ బాధ్యత లు స్వీకరించిన తరువాత స్వచ్ భారత్ మిషన్ ప్రారం భించి, ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు ఆత్మగౌరవం కోసం మరుగుదొడ్లు ఏర్పాటు చేయడం వంటి అనేక కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచడానికి కొంత సమ యం కేటాయించాలని, సేవా పక్షంలో భాగంగా బీజేపీ నాయకులు తమ గ్రామాల్లో ఇలాంటి శుభ్రతా కార్యక్ర మాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం కాపాడే విధంగా ప్రతిరోజూ పట్టణాలు, గ్రామాల్లో దోమల మందు పిచికారీ చేయా లని డిమాండ్ చేశారు. లేకపోతే ప్రభుత్వం ప్రజా ఆరో గ్యం పట్ల నిర్లక్ష్యం చూపిస్తే బీజేపీ పోరాటానికి సిద్ధంగా ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ రాష్ట్రఅధ్యక్షుడు గంధమల్ల ఆనంద్ గౌడ్,రాష్ట్ర నాయకులు గొంగళ్ల మహేష్,జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు బాల్నే శ్రీనివాస్ గౌడ్,జిల్లానాయకులు తాళ్ల పల్లి వెంకటేశ్వర్లు గౌడ్,మీడియా కన్వీనర్ కాదుగాయ రమేష్, మండల ప్రధాన కార్యదర్శి వెలిశాల శ్రీనివాస్, ముక్కెర రమేష్ యాదవ్,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు ఊరటి రాజు ముదిరాజ్, మండల నాయ కులు అనిల్ నాయక్, కట్ల అనిల్ కుమార్ ముదిరాజ్ లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలి

## ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్




**సత్తుపల్లి/సెప్టెంబర్18(జర్నలిస్ట్ వార్త):** విద్యార్థులు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ అన్నారు.స్థానిక మదర్ తెరిసా అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో వివిధ విభాగాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు మిస్టు వుమెన్ వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాసం పై శిక్షణ కార్యక్రమమును గురువారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద, తుమ్మల యుగేందర్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు చక్కటి ప్రణాళికతో చదివి ప్రభుత్వ ప్రైవేటు రంగంలో మంచి కొలువులు సాధించాలన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు మంచి ఆర్థిక వనరులుగా ఎదగాలన్నారు తద్వారా దేశానికి రాష్ట్రానికి మంచి కీర్తి ప్రతిష్టలు తేవాలన్నారు. ఈ కార్యక్రమం ముగింపు తరువాత కళాశాల యాజమాన్యం ముఖ్య అతిథి సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద, మరియు డాక్టర్ తుమ్మల యుగంధర్.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చలసాని హరి కృష్ణ మాట్లాడుతూ కాలేజీలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల యొక్క బంగారు భవిష్యత్తుకు మంచి దిశా నిర్దేశం చేసి చక్కటి ప్రణాళికతో ఎలా చదవాలి, అనే అంశంపై తగు సూచనలు, మెలుకులను చెప్పిన అతిథులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ శ్రీ చలసాని సాంబశివరావు, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం వి రామచంద్ర రావు, మిస్టు ఉమెన్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ టి పద్మజ్యోతి, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు .ప్రముఖ ఇన్స్పైర్ అండ్ ఇగ్నైట్ ఫౌండేషన్ డైరెక్టర్స్ దాసరి. రంజిత్ , యు. శ్రీరాం, డి.సుధాకర్ లైఫ్ కోచ్ బి.సంపత్ పాల్గొన్నారు.

# ప్రజల అవసరాల మేరకే పనిచేస్తాం

## - మంత్రి తుమ్మల



**సత్తుపల్లి/సెప్టెంబర్18(జర్నలిస్ట్ వార్త):** ప్రజల ఆకాంక్ష అవసరాల మేరకే శాశ్వత గుర్తింపు కై పనిచేస్తామని సత్తుపల్లి సమగ్ర అభివృద్ధికి చర్యలు చేపట్టనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. గురువారం సత్తుపల్లి పట్టణంలోని నీలాద్రి అర్బన్ పార్క్ లో నూతనంగా ఏర్పాటు చేసిన చైన్ లింక్ ఫెన్సింగ్, ఎకో ఫ్రెండ్లీ సఫారీ వెహికల్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయనంద్, సిసిఎఫ్ భీమానాయక్, జిల్లా అటవీశాఖ అధికారి సిద్దార్థ్ విక్రం సింగ్ లతో కలిసి ప్రారంభించారు. బ్యాటరీ అపరేటెడ్ వెహికల్ లో కలెక్టర్ ను పక్కన కూర్చోపెట్టుకొని మంత్రి డ్రైవింగ్ చేస్తూ పార్క్ మొత్తం వీక్షించారు. సత్తుపల్లి ఖమ్మం ప్రధాన రోడ్డులోని అటవీశాఖ డివిజన్ కార్యాలయంలో అటవీ అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులు అర్పించి మొక్కను నాటారు. పరేడ్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన పోడియంను ప్రారంభించారు.అనంతరం అటవీశాఖ సత్తుపల్లి కార్యాలయంలో నూతనంగా నిర్మించిన మీటింగ్ హాల్ ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. అడవుల సంరక్షణ పర్యవేక్షణ కోసం అటవీ సిబ్బందికి రక్షణ పరికరాలు, మొబైల్ ఫోన్ లను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ.. సత్తుపల్లి పట్టణ సుందరీకరణ కోసం చిత్తశుద్ధితో పనిచేస్తే ప్రజల హృదయాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు చిరస్థాయిలో నిలిచిపోతారని అన్నారు. రాజకీయాల, పార్టీలకతీతంగా సత్తుపల్లి కేంద్రంగా గ్రీన్ ఫీల్డ్ హైవే, రైల్వే లైన్, నీటి పారుదల సౌకర్యం కల్పన అభివృద్ధి పనులు జరిగేందుకు తన వంతు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. సత్తుపల్లి గౌరవం కాపాడే విధంగా స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పని చేయాలని అన్నారు. సత్తుపల్లిలో జరిగే పని రాష్ట్రమంతా విస్తరించేలా చూడాలని అన్నారు. మన దగ్గర ఉన్న చెరువు, బడి, కళాశాల, రోడ్ల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి నెలా అటవీ సంరక్షణ కోసం ఎఫ్.పి.సి. కమిటీ సమావేశాలు నిర్వహించి క్షేత్ర స్థాయిలో ఉత్పన్నమయ్యే చిన్న, చిన్న సమస్యలు ఏర్పాటుకు పరిష్కరించుకోవాలని అన్నారు. అడవుల సంరక్షణకు ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఎస్ మంజుల, సింగరేణి కొత్తగూడెం ఏరియా జిఎం షాలెం రాజు, అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, ఫారెస్ట్ రేంజర్ స్నేహా లత, కల్లూరు ఏసిపి రఘు, పట్టణ సీఐ టి శ్రీహరి, మున్సిపల్ కమిషనర్ నరసింహ, ఆర్ అండ్ బి సింగరేణి అధికారులు, ఫారెస్ట్ డివిజన్ అధికారులు బీట్ ఆఫీసర్లు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దయానంద్ విజయకుమార్, సత్తుపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్, కల్లూరు మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్, సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజలా రాణి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది

## రాష్ట మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**కూసుమంచి/సెప్టెంబర్18(జర్నలిస్ట్ వార్త):** పేద ప్రజల అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం కూసుమంచి మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కూసుమంచి గ్రామంలో 35 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణాలకు, చేగొమ్మ గ్రామంలో 49 లక్షల 50 వేలతో నిర్మించనున్న అంతర్గత సీసీ నిర్మాణాలకు, కేశవాపురం గ్రామపంచాయతీ చింతల తండా గ్రామంలో 20 లక్షల 50 వేలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ చేగొమ్మ గ్రామంలో 20 లక్షల రూపాయలతో ఆరోగ్య కేంద్రం, 20 లక్షల రూపాయలతో పంచాయతీ భవనం, మంచి నీటి పథకానికి 4.5 లక్షలు ఖర్చు చేసి పూర్తి చేయడం జరిగిందని అన్నారు. ప్రజలు అందిస్తున్న సహకారంతో ప్రభుత్వం నుంచి కోట్ల రూపాయల తీసుకుని వచ్చి అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. అర్హులైన నిరు పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుందని అన్నారు. అంతకుముందు మంత్రివర్యులు కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 18 కళ్యాణలక్ష్మి, ఇద్దరు షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ ఎస్ఇ యాకోబు, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, కూసుమంచి మండల తహసీల్దార్ రవికుమార్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా చొక్కం రాములు

**స్టేషన్ ఘన్పూర్/సెప్టెంబర్18 (జర్నలిస్ట్ వార్త):** మండలంలోని తాటికొండ గ్రామంలో గల ముదిరాజ్ కమ్యూనిటీ హాల్లో గురువారం 150 మంది ముదిరాజ్ కుల సభ్యుల ఆధ్వర్యంలో మత్య సొసైటీ డైరెక్టర్ లు నారబోయిన మల్లేష్, నీల యాదగిరి, గౌరవ సలహాదా రులు పర్శ రాజు ఆధ్వర్యంలో ముదిరాజు సంఘం గ్రామ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్షుడిగా చొక్కం రాములు, ఉపా ధ్యక్షుడిగా పండుగ భద్రయ్య, ప్రధాన కార్యదర్శిగా నారాబోయిన గోపాల్, కోశాధికారిగా పండుగ రమేష్, గౌరవ సభ్యులుగా పండగ శ్రీనివాస్, నారబోయిన వెంకటయ్య, నారబోయిన తిరుపతి, నారబోయిన రాజు, మావురపు మహేష్, నల్ల బుజంగం, చొక్కం రాజు, మారబోయిన ఎల్లస్వామి, పండుగ పరుశరా ములు ముదిరాజ్ సంఘం యూత్ అధ్యక్షుడిగా నీల రాజు,సభ్యులుగా పంజ తిరుపతి, బూస సాంబరాజు, పుట్ట అశోక్, పండుగ అశోక్, అనిల్, తరాల నరసిం హులు, నారబోయిన సతీష్, నారబోయిన రంజిత్, నాగరాజులను ఎన్నుకున్నారు.

## బయ్యారంలో సోషల్ టీచర్ కావాలంటూ రోడ్డుపై విద్యార్థిల ఆందోళన



**బయ్యారం/సెప్టెంబర్ 18(జర్నలిస్ట్ వార్త):** బయ్యారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లోని విద్యార్థినిలు క్లాసులు బహిష్కరించి గురువారం రోడ్డుపై,ఎమ్ఈఓ ఆఫీస్ దగ్గర, గాంధీ సెంటర్ లో విద్యార్థినిలు ఆందోళన చేశారు. ఈ విద్యా సంవత్సరం మొదటి నుంచి పాఠశాలలో సోషల్ టీచర్ లేక పాఠాలు చెప్పడం లేదని,పదవ తరగతి చదువుతున్న తాము సోషల్ పాఠాలు చెప్పకుంటే ఉత్తీర్ణత ఎలా సాధించాలని వారు మీడియా ముందు వాపోయారు.సోషల్ టీచర్ కోసం అధికారులకు విన్నవించి వారు పట్టించుకోవడం లేదని తెలిపారు.టీచర్ లేకపోవడం వల్ల తాము పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాదించాలంటే భయంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే జిల్లా కలెక్టర్,జిల్లా విద్యాధికారి స్పందించి సోషల్ టీచర్ ని నియమించాలని వారు కోరారు.ఈ ఆందోళన కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలాలను సందర్శించిన శాస్త్రవేత్తల బృందం



**వర్ధన్నపేట/సెప్టెంబర్18(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, వరంగల్ శాస్త్రవేత్తల బృందం వర్ధన్నపేట్ మండలంలోని కట్రియాల, ఇల్లందా గ్రామాలలో పత్తి, వరి పంటలను సందర్శించడం, గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా సీనియర్ శాస్త్రవేత్త కోఆర్డినేటర్ డాక్టర్. ఏ. విజయ భాస్కర్ మాట్లాడుతూ పత్తి పంటలో ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వడలు తెగులు నివారణకు కాపర్ ఆక్సి క్లోరైడ్ 3గ్రా. లీ నీటిలో కలిపి మొక్క మొదలు తడిచేలా పిచికారి చేసుకోవాలని, పీల్చేచే పురుగుల నివారణకై వేప నూనె (1500 పీపీ యం) ఎకరా కు లీటర్ మందు చొప్పున లేదా అసిఫేట్ ఎకరాకు 300 గ్రాములు చొప్పున లేదా ఫ్లునికామైడ్ 50 మీ. లీ. చూపిన 200 లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు.పత్తిలో కాయ కుళ్ళు తెగులు నివారణకు 30 గ్రా కాపర్ ఆక్సి క్లోరైడ్ ం 2 గ్రా స్ట్రెప్టో సైక్లిన్ కలిపి 10 లీటర్ల నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు.వరిలో కాండం తొలుచు పురుగు మరియు ఆకు ముడత పురుగు నివారణకు క్లోరాంట్రనిలిప్రోలు 60 మి. లీ. 200 లీటర్ల నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచనలు అందించారు. ఈ కార్యక్రమంల్లో శాస్త్రవేత్తలు డా. రాజకుమార్, మండల వ్యవసాయ అధికారి విజయ్ కుమార్, ఎ ఈ ఓ రాజేందర్, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం

### - గ్రామపంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ



**స్టేషన్ ఘన్పూర్/సెప్టెంబర్18 (జర్నలిస్ట్ వార్త):** పౌష్టికాహారం తోనే గర్భిణీలు, బాలింతలు, చిన్నారు లు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని గ్రామపంచాయతీ కార్యదర్శి ఏదునూరి సత్యనారాయణ అన్నారు. మండలంలోని తాటికొండ గ్రామంలో గల ఉన్నత పాఠశాలలో గురువారం అంగన్వాడి సెంటర్ల ఆధ్వర్యం లో పోషణ మాస మహెూత్సవాలు ఘనంగా నిర్వహిం చారు. పోషణ మాసోత్సవాల్లో భాగంగా కిశోర బాలికలకు బిఎంఐ పరీక్షలు నిర్వహించి, పిల్లల కోసం బరువు ఎత్తు కొలతలు తీయడం జరిగింది. ఆహారం లో చక్కెర, నూనె వినియోగాన్ని తగ్గించే విషయంపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడు తూ సమతుల ఆహారంతో సంపూర్ణ ఆరోగ్య సమ సమాజం రూపుదిద్దుకుంటుందని అన్నారు. ఈనెల 17 నుండి నుండి వచ్చేనెల 16వ తేదీ వరకు జరగను న్న పోషణ మహెూత్సవాల్లో అంగన్వాడీ టీచర్లు ప్రతి ఇంటిని సందర్శించి పోషణ లోపం ఉన్న గర్భిణీలను, తల్లులను, చిన్నారులను గుర్తించి ఆరోగ్య వంతులుగా చేయడం కార్యక్రమ ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. పిల్లల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. పిల్లలకు సక్రమంగా పోషకాహా రం అందేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అంగన్వాడి టీచర్లపై ఉందని అన్నారు. పోషణ మాస ఉత్సవాల సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జ్యోతి, అంగన్వాడిటీచర్లు పద్మ, ధనలక్ష్మి, సులోచన, అరుణా దేవి, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధే లక్ష్యంగా ముందుకు తుమ్మల నాగేశ్వరరావు



**సత్తుపల్లి/సెప్టెంబర్ 18(జర్నలిస్టు వార్త):**అభివృద్ధే లక్షంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు పోతుందనితుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సత్తుపల్లి పట్టణంలోని వేంసూర్ రోడ్డు నందుగల నీలాద్రి అర్బన్ పార్కు నందు గురువారం సుమారు కోటి రూపాయల వ్యయంతో నిర్మించిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల తో పాటు ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాఘవయ్య దయానంద్ ఖమ్మం జిల్లా కలెక్టర్ తుమ్మల అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# లంబాడి జాక్ కన్వీనర్ గా బానోతు సురేష్ నాయక్ నియామకం



**నర్సంపేట/ సెప్టెంబర్18(జర్నలిస్ట్ వార్త):** నర్సంపేట నియోజకవర్గ లంబాడి జేఏసీ కన్వీనర్ డాక్టర్ జాటోత్ ఉదయ్ సింగ్ ఆధ్వర్యంలో మండల జాక్ కన్వీనర్ గా బానోతు సురేష్ నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట మండలంలోని అన్ని తండా లను తిరిగి తండా కమిటీలు, గ్రామాల్లో గ్రామ కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. మొత్తం 20 మంది సభ్యులతో కమిటీ ఎన్నుకున్నారు. కులాల మధ్య చిచ్చు పెడుతున్న భద్రాచలం ఎమ్మెల్యే సోయం బాబురావు,తెల్లం వెంకటరావు లంబాడి లు బంజారాలు ఎస్టీలు కారు అని వీరికి ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని సుప్రీంకోర్టులో కేసు వేశారు. మేము రాజ్యాంగ బద్ధంగానే ఎస్టీ హెూదా కలిగి ఉన్నామని మేము ఈ దేశంలో మూలవాసులమ్ మాత్రమే అన్నారు. ఈ సమావేశంలో ధరావతు సురేష్ జంగాలపల్లి తండా ప్రధాన కార్యదర్శి,జాటోతు భీమ్లా నాయక్ ముత్యాలమ్మ తండా,గౌరవ అధ్యక్షులు,బానోతు కిషన్ నాయక్, ఆకుల తండా గౌరవ సలహాదారు అజ్మీరా రాము బొజ్జ నాయక్ తండ, సలహాదారులు నునావత్ పవన్ నాయక్ ముత్యాలమ్మ తండా, సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# 23న హమాలీ యూనియన్ జిల్లా మహాసభను జయప్రదం చెయ్యండి

## -సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్




**బయ్యారం/సెప్టెంబర్ 18(జర్నలిస్ట్ వార్త):** హమాలీ కార్మికుల సమస్యల పరిష్కారానికై నిరంతరం కృషి చేస్తున్న ఆల్ హమాలీ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా మహాసభ ఈ నెల 23న మహబూబాబాద్ లో జరుగుతుందని,హమాలీ కార్మికులు పాల్గొని జిల్లా మహాసభను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్,హమాలీ యూనియన్ జిల్లా కార్యదర్శి కుమ్మరికుంట్ల నాగన్నలు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రములోని వేజేళ్ళ సైదులురావు భవనంలో హమాలీ వర్కర్స్ యూనియన్ మండల మహాసభ వెన్ను మోహన్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ మహాసభలో వారు పాల్గొని మాట్లాడుతూ హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయకుండా పాలకులు హమాలీలను చిన్నచూపు చూస్తున్నారని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా హమాలీ కార్మికుల సంక్షేమానికి వెంటనే బోర్డు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల జిల్లా మహసభలో చర్చించి కార్యాచరణ రూపొందిస్తామని ప్రకటించారు.ఈ నెల 23న జిల్లా కేంద్రంలో జరిగే జిల్లా మహాసభను జయప్రదం చేయాలని కార్మికులను కోరారు.

### నూతన మండల కమిటీ ఎన్నిక

అనంతరం హమాలీ యూనియన్ మండల కమీటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల అధ్యక్షులుగా వెన్ను మోహన్,ఉపాధ్యక్షులుగా వేముల సోమిరెడ్డి,బాణోత్ శ్రీను, ప్రధాన కార్యదర్శిగా పతంగి పురుషోత్తం,సహాయ కార్యదర్శులుగా గంజి అప్పయ్య,తోట వీరన్నలు ఎన్నికయ్యారు.
ఈ మహాసభలో సిపిఎం మండల కార్యదర్శి నంబూరి మధు, సీఐటీయూ మండల కన్వీనర్ వల్లాల వెంకన్న, హమాలీ యూనియన్ నాయకులు రాము,రాంరెడ్డి,పెంటయ్య,వీరన్న, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారం సొసైటీలో జరిగిన అక్రమాలను వెలికి తియ్యాలి

## -మాజి జెడ్పిటిసి అంగోత్ బిందు.



**బయ్యారం/సెప్టెంబర్18 (జర్నలిస్ట్ వార్త):**
బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు బానోత్ మురళి కృష్ణ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కోదండరామస్వామి ఫంక్షన్ హాల్ లో గురువారం జరిగిన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా మాజీ జెడ్పీటీసి బిందు హాజరై మాట్లాడుతూ బయ్యారం సొసైటీనీ అడ్డాగా చేసుకొని మూల మధుకర్ రెడ్డి చేయని దందా,అవినీతి అక్రమాలు లేవని బయ్యారం సొసైటీ తన పార్టీ కార్యాలయం అయినట్టు సోసైటీలో పంచాయతీలు,సెటిల్ మెంట్లు చేసుకుంటూ సొసైటీలో దొంగ ఖాతాలు తెరిచి అందిన కాడికి లక్ష రూపాయిలు కాజేశాడని ఆరోపించారు.2021 సం,,లో 89 లక్షలు అక్రమాలకు పాల్పడుతున్న విషయం డైరెక్టర్లు గమనించి అప్పటి జిల్లా డిసిఓ కు పిర్యాదు చేసినా కాలయాపన చేసి అధికారులు పట్టించుకోలేదని విమర్శించారు.
బిఆర్ఎస్ నాయకులు సొసైటీ కార్యవర్గ సభ్యుల ఫిర్యాదు మేరకు విచారణ తూతూ మంత్రంగా చేబట్టి 50లక్షలు రికవరీ చేసినట్లు చెప్పారని, అప్పటి నుండి నేటి వరకు అతనిలో ఎటువంటి మార్పు రాలేదని, అధికారులు ఇష్యూ చేసిన నోటీస్ లలో ఇంకా పెద్దఎత్తున అక్రమాలు జరిగినట్టు రైతులలో అనుమానాలు ఉన్నాయని,సొసైటీలో జరిగిన అక్రమాల మీద జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని ప్రత్యేక అధికారిని నియమించి,విచారణ లోతుగా క్షుణ్ణంగా జరిపించాలనివారు కోరారు. వెంటనే బాయ్యారం సొసైటీ కార్యాలయంలో రికార్డులను స్వాధీన పరుచుకోవాలని లేకుంటే తనకున్న పలుకుబడితో రికార్డులు కూడా తారుమారు చేసే అవకాశం ఉందని ఆరోపించారు.అధికారులు దొంగ సొమ్మును రికవరీ చేయాలని,లేని యెడల దశల వారీగా ఉద్యమాలు చేపట్టి న్యాయం కోసం రైతుల కోసం పోరాటం చేస్తామని తెలిపారు.రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి మారి తానొక్కడినే మండలాన్ని అభివృద్ధి చేస్తున్నానంటూ సోషల్ మీడియాలో ప్రచారం చేసుకుంటున్నాడని విమర్శించారు.ఈ అక్రమాలపై ఎమ్మెల్యే రైతు సహకార సంఘంలోని రైతులకు ఏ మేరకు న్యాయం చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు.ఇప్పటికై అవినీతి పరుడైన సొసైటీ మాజీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి పై విచారణ జరిపించి రైతులలో ఎమ్మేల్యే చిత్తశుద్ధి నిరూపించుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గంగుల సత్యనారాయణ,ఏనుగుల ఐలయ్య,లక్ష్మణ్ నాయక్,జగన్,సింగారం శ్రీను,జెర్పుల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం

**49వ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి - మాంకాల యాదగిరి, ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్**



**సంగ్యం/సెప్టెంబర్18(జర్నలిస్ట్ వార్త)** :తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం 49వ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్మాంకాల యాదగిరి అన్నారు.తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువ సంఘం (1033/77) యొక్క కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం సంగెం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మండల అద్యక్షులుమెట్టుపల్లి సునీల్ అధ్యక్షతన నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ మాంకాల యాదగిరి హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం యొక్క 49వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఉమ్మడి వరంగల్ జిల్లా ( వరంగల్, హనుమకొండ, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్) పరిధిలో ఈనెల 21వ తేదీన హనుమకొండ లో జరిగే ఆవిర్భావ దినోత్సవానికి ఆయా జిల్లాలోని గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర శాఖ ప్రతినిధులు హాజరై విజయ విజయవంతం చేయాలని, ఆయా శాఖలో అనేక ఉత్తమ సేవలు అందించిన సభ్యులకు సన్మానం, ప్రతిభ పురస్కారాలు ఉంటాయి, కావున ఆయా జిల్లా శాఖ అధ్యక్ష కార్యదర్శులు తగిన సమాచారం అందించాలని, అన్ని గ్రామ శాఖల ఆధ్వర్యంలో ఉదయం 8 గంటలకు, మండల శాఖల,జిల్లా శాఖల ఆధ్వర్యంలో ఉదయం 9 గంటలకు, నీలిరంగు తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం 1033/77 రిజిస్ట్రేషన్ నెంబర్ గల జెండా ఆవిష్కరణ చేసుకొని, హనుమకొండలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగే కార్యక్రమంలో పాల్గొనాలన్నారు, ఇంకా ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మహంకాళి మొగిలి, మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు మెట్టుపల్లి కొమురయ్య, మాజీ సర్పంచ్ గుండేటి బాబు, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్ , సంగెం మండల అడహక్ కమిటీ చైర్మన్ మెట్టుపల్లి షద్రక్ ,జిల్లా సంయుక్త కార్యదర్శులు బొజ్జ సురేష్, గుండేటి లవకుమార్ , కుల పెద్దలు గుండేటి రవి, గుండేటి రాజు, నాయకులు పులి సాంబయ్య, ఆగపాటి రామకృష్ణ,రాజు, ప్రభాకర్,స్వామి,భారత్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు

# నర్సింగరావుపల్లిలో ప్రజాప్రాధాన్యతా
# గ్రామ అంచనా కార్యక్రమం వైభవంగా

**హనుమకొండ బ్యూరో/ సెప్టెంబర్18(జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని నర్సింగరావుపల్లి గ్రామంలో శ్రీ యూనివర్సిటీ వ్యవసాయ విభాగం ఆధ్వర్యంలో ప్రజాప్రాధాన్యతా గ్రామ అంచనా కార్యక్రమం (పిఆర్ఎ) గురువారం ఘనంగా నిర్వహించబడింది. గ్రామంలోని వనరులు, సమస్యలు, అవకాశాలు, ప్రజల అవసరాలను సమగ్రంగా తెలుసుకోవడమే ఈ కార్యక్రమం ఉద్దేశ్యమని నిర్వాహకులు పేర్కొన్నారు.





### ప్రత్యేక అతిథుల హాజరు

కార్యక్రమానికి వ్యవసాయ విభాగం డీన్ డా. జి. భూపాలరాజ్, గ్రామాభివృద్ధి సమన్వయకర్త డా. జి. శ్రీకర్ రెడ్డి, గ్రామ సమన్వయకర్త డా. రాథోడ్ లాల్ సింగ్, అంశ సమన్వయకర్త ముతా శ్రావ్య, వ్యవసాయ విస్తరణ అధికారి జి. హరీష్, గ్రామ వ్యవసాయ ప్రోత్సాహక అధికారి డి. నిఖిల్ ప్రత్యేక అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన అతిథులు, పిఆర్ఎ వంటి కార్యక్రమాల ద్వారా గ్రామ ప్రజలతో నేరుగా మమేకం కావడం ద్వారా వాస్తవ సమస్యలను తెలుసుకోవచ్చని, అలాగే విద్యార్థులు నేర్చుకున్న జ్ఞానాన్ని గ్రామాల అభివృద్ధి దిశగా వినియోగించవచ్చని పేర్కొన్నారు.

### విద్యార్థుల చురుకైన పాత్ర

ఈ కార్యక్రమంలో విద్యార్థులు జి. శివాని, జి. సంధ్య, ఎస్. వాంగ్మయి, చి. ఆశ్రిత, ఎ. మాత్రమే, పి. రిషిక చురుకుగా పాల్గొన్నారు. వారు గ్రామ ప్రజలతో సంభాషణలు జరిపి సమస్యలు, అవసరాలు, వనరుల స్థితిగతులను వివరంగా నమోదు చేశారు. పంటల సాగు, నీటి వనరుల వినియోగం, పశుపోషణ, విద్య, ఆరోగ్య సదుపాయాలు, రవాణా, ఉపాధి అవకాశాలు వంటి అంశాలపై చర్చలు జరిపారు.

### గ్రామ అభివృద్ధి దిశగా పిఆర్ఎ

పిఆర్ఎ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం గ్రామంలో అందుబాటులో ఉన్న సహజ వనరులను సమర్థవంతంగా వినియోగించే మార్గాలను సూచించడం, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అర్థం చేసుకొని వాటి పరిష్కారానికి కొత్త ఆలోచనలు, ప్రణాళికలు రూపొందించడం. ఈ విధానంతో గ్రామ ప్రజలే తమ సమస్యలను గుర్తించి పరిష్కారం వైపు అడుగులు వేయగలరని అధికారులు చెప్పారు.

### ప్రజల స్పందన

గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమం పట్ల స్థానికులు సానుకూలంగా స్పందించారు. విద్యార్థులు గ్రామంలో తాము ఎదుర్కొంటున్న కష్టాలను తెలుసుకోవడానికి ముందుకు రావడం హర్షించదగిన విషయం అని, భవిష్యత్తులో ఈ కార్యక్రమాల ద్వారా సమస్యలు పరిష్కార దిశగా కదలికలు వస్తాయని వారు అభిప్రాయపడ్డారు.

### నిర్వాహకుల అభిప్రాయం

కార్యక్రమం అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ, పిఆర్ఎ కార్యక్రమం ద్వారా గ్రామ ప్రజలకు అభివృద్ధి పై అవగాహన పెంపొందించడంతో పాటు విద్యార్థులు కూడా గ్రామీణ స్థాయి సమస్యలను అర్థం చేసుకోవడంలో అనుభవం పొందారని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు గ్రామాభివృద్ధి దిశగా ఒక బలమైన వేదికగా నిలుస్తాయని, భవిష్యత్తులో మరిన్ని గ్రామాల్లో కూడా ఈ తరహా కార్యక్రమాలను నిర్వహించనున్నట్టు తెలిపారు.

# జిఎస్టీ సంస్కరణలు స్వాగతిస్తూ అసెంబ్లీ తీర్మానం


**జీఎస్టీ 2.0 సంస్కరణలతో పేదలకు ఎంతోమేలు**

**140 కోట్ల మందికి మేలు జరుగుతుంది**

**ఇలాంటి సాహసం కేవలం మోడీకే సాధ్యం**

**అసెంబ్లీలో సిఎం చంద్రబాబునాయుడు**





**అమరావతి,సెప్టెంబర్18(జర్నలిస్ట్ వార్త):** జీఎస్టీ 2.0 సంస్కరణలను స్వాగతిస్తూ ఏపీ అసెంబ్లీ తీర్మానంచేసింది. ఇది పేదలకు పెద్ద ఊరట కలిగించే అంశంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. దేశంలో తొలిసారిగా జీఎస్టీ 2.0 సంస్కరణలపై ఏపీ శాసనసభ తీర్మానం చేసిందని తెలిపారు. జీఎస్టీ 2.0 కొత్త శ్లాబుల వల్ల జరిగే ప్రయోజనాల గురించి శాసనసభ ద్వారా రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. తన రాజకీయ జీవితంలో మొదటిసారి ఇలాంటి జీఎస్టీ సవరణలు చూశానని చెప్పుకొచ్చారు. గతంలో డబ్బులు లేనప్పుడు ట్యాక్స్ వేసేవారని.. దీంతో ప్రజలు ఇబ్బందులు పడేవారని తెలిపారు. ఆర్థిక సంస్కరణలు, టెక్నాలజీ, సవరణలను అమలు చేయడానికి తాను ముందు ఉంటానని ఉద్ఘాటించారు. ఎవరైతే సంపద సృష్టించలేరో వారికి సంక్షేమం ఇచ్చే అర్హత లేదని చమత్కరించారు. జీఎస్టీ స్లాబ్‌లలో మార్పు వస్తే ఇబ్బందులు వస్తాయని.. ఆదాయం తగ్గుతుందని ఆర్థిక శాఖ అధికారులు తనకు మొదట చెప్పారని గుర్తుచేశారు. అయితే వారితో దేశమే తొలి ప్రాధాన్యమ్ని .. దాని తర్వాతే ఆదాయమని తాను చెప్పానని అన్నారు. ముందు ఏపీ నుంచి అధికారులు వెళ్లి జీఎస్టీ 2.0 సంస్కరణలకు మద్దతు ఇవ్వాలని ఆదేశించినట్లు- చెప్పారు. ఐదు టైర్ల స్లాబ్‌ల నుంచి 2 స్లాబ్‌లకు జీఎస్టీని మార్చడం వల్ల 140 కోట్ల మందికి మేలు జరుగుతుందని తెలిపారు. ఈసారి అన్ని పండుగలు ఘనంగా చేసుకునే అవకాశం వస్తుందని చెప్పుకొచ్చారు. గతంలో సంక్రాంతికి కానుక ఇచ్చామని... ఈరోజు జీఎస్టీ సవరణలతో 12 శాతంలో ఉన్న వారు సున్నా శాతం జీఎస్టీ కిందకు వచ్చేస్తారని తెలిపారు. కొంతమందే ఇలాంటి జీఎస్టీ సవరణలు చేయగలుగుతారని... అలాంటి వారిలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముందుంటారని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. 11 సంవత్సరాల్లో ప్రధాని మోదీ నిర్ణయాలు చూస్తే ట్యాక్స్ పేయర్స్ 130 శాతం మంది పెరిగారని వివరించారు. జీఎస్టీ బిల్లులు 207 శాతం పెరిగాయని... ఈరోజు రూ.22.08 లక్షల కోట్ల ఆదాయం జీఎస్టీ ద్వారా వస్తోందని వెల్లడించారు. అన్ని రాష్ట్రప్రభుత్వాలకు జీఎస్టీ 2.0 సవరణలను వివరించిన తర్వాతనే ఆమోదించారని తెలిపారు. ఇంకా కొంచెం కష్టపడితే డబుల్ డిజిట్స్ సాధించే ఏ-కై-క దేశం భారతదేశమే అవుతుందని నొక్కిచెప్పారు సీఎం చంద్రబాబు. జీఎస్టీ వల్ల రూ.2లక్షల కోట్లు-జనరేట్ అవుతుందని వివరించారు. ఎంత ఇన్సెంటివ్స్ ఇస్తున్నామో అంత ప్రభావం జీఎస్టీ 2.0 సవరణల ఒక్క నిర్ణయం వల్ల వస్తుందని అన్నారు. ట్యాక్స్ , ఉద్యోగాలు, ఆదాయం ఇలా ఒకదానికి ఒకటి ఆధారపడి ఉండి ఆర్థిక వ్యవస్థకు బూస్ట్‌గా తయారు అవుతాయని చెప్పుకొచ్చారు. ఈ బెనిఫిట్‌ను డబుల్ ఇంజన్ సర్కార్ ఎలా ఉపయోగపడుతుందో ప్రజలకు చెప్పాలని సూచించారు. నిత్యావసరాలు చాలా వరకూ బెనిఫిట్ లభిస్తుందని పేర్కొన్నారు. కార్లు, ఏసీలు, ఫ్రిడ్జ్‌లు 28 నుంచి 18శాతం జీఎస్టీ తగ్గుతుందని.. దీంతో మధ్యతరగతి వారు కూడా ఏసీలు వినియోగించడానికి ముందుకు వస్తారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# మేడారం జాతర మాస్టర్ ప్లాన్ సిద్ధం



**హైదరాబాద్,సెప్టెంబర్18(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ కుంభమేళాగా పిలుచుకొనే మేడారం జాతరకు సంబంధించి ఆదివాసీ గిరిజన సంస్కృతీ సంప్రదాయాలకు అనుగుణంగా సమ్మక్క సారలమ్మ గద్దెల ఆధునీకరణ, భక్తులకు సౌకర్యాలు వంటి ప్రాధాన్యతా అంశాలతో కూడిన మాస్టర్ ప్లాన్‌కు తుదిరూపు ఇవ్వడం జరిగిందని వరంగల్ ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ మాస్టర్ ప్లాన్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆమోదం లభించిన వెంటనే ఆధునీకరణ పనులు ప్రారంభించి వందరోజుల్లోగా పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని వెల్లడించారు. దేశం నలుమూలల నుంచి మేడారం మహాజాతరకు వచ్చే లక్షలాది మంది భక్తులకు మెరుగైన దర్శనం, ఇతర సౌకర్యాలు లభించే విధంగా అంగుళం తేడా లేకుండా శాస్త్రోక్తకరంగా సమ్మక్క సారలమ్మ పూజారుల సూచనలు,

సలహాలను ప్రతి అంశంలోనూ పరిగణనలోకి తీసుకొని మాస్టర్ ప్లాన్ రూపొందించడం జరిగిందని తెలిపారు. అమ్మవార్లను దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా మాస్టర్ ప్లాన్ రూపొందించామని స్పష్టం చేశారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలోని తన కార్యాలయంలో రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో కలిసి మేడారం సమ్మక్క సారలమ్మ మాస్టర్ ప్లాన్‌పై గురువారం నాడు సమీక్షించారు. గద్దెలను అభివృద్ధి డిజైన్, సమ్మక్క సారలమ్మ ప్రధాన ద్వారం డిజైన్, ప్రహారీగోడ నిర్మాణానికి అవసరమైన రాతి డిజైన్ గద్దెల అభివృద్ధి తర్వాత అదనంగా ఎంత విస్తీర్ణం పెరుగుతుంది వంటి అంశాలపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. అభివృద్ధి పనులకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను రెండు రోజుల్లో సమర్పించాలని మాస్టర్ ప్లాన్ తయారుచేసిన కన్సల్టెన్సీని ఆదేశించారు.

అందరి అభిప్రాయాలతోనే గద్దెల డిజైన్ తయారు మంత్రి పొంగులేటి మాట్లాడుతూ అధికారులు, కన్సల్టెన్సీ ప్రతినిధులు స్వయంగా మేడారం వెళ్లి అక్కడి పూజారులు, స్థానిక ప్రజల అందరి అభిప్రాయాలను తీసుకొని గద్దెల డిజైన్ తయారు చేశారని అన్నారు. గతంలో భక్తులకు క్యూలైన్ల వలన పగిడిద్దరాజు, గోవిందరాజుల దర్శనం సరిగా లభించేదికాదని అన్నారు. మహాజాతర సమయంలో ఇది భక్తులకు ఇబ్బందికరంగా ఉండేదని, ఈ సమస్యను పరిష్కరించేందుకు భక్తుల సౌకర్యార్థం గద్దెల ప్రాంగణాన్ని విస్తరిస్తున్నామని తెలిపారు. తెలంగాణలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతర ప్రపంచంలోనే అతి పెద్ద గిరిజన పండుగగా ప్రసిద్ధి గాంచిందని, ఇది గిరిజన సంప్రదాయ రీతికి దర్పణం పడుతుందని అన్నారు. తమ కష్టాలను కడతేర్చే కలియుగ దైవాలుగా, వనదేవతలుగా సమ్మక్క సారలమ్మలను భక్తి శ్రద్ధలతో ఆరాధిస్తారని తెలిపారు. సమ్మక్క సారలమ్మల త్యాగం, ఔన్నత్యం మరింత చాటి చెప్పేలా ఆలయ ప్రాంగణం రూపకల్పన జరుగుతోందని తెలిపారు. మేడారం ఆలయంతో పాటు ఆ పరిసర ప్రాంతాల్లోని అన్ని దేవాలయాలను శోభాయమానంగా తీర్చిదిద్దుతామని తెలిపారు.

# సాక్షి ఎడిటర్ పై ఏపీ సర్కార్
# అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలి.

**- ఆర్ఎస్పి. డిమాండ్**



**వర్ధన్నపేట/సెప్టెంబర్ 18(జర్నలిస్ట్ వార్త):** సాక్షి ఎడిటర్ పై ఏపీ సర్కార్ అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని ఆర్ఎస్పి పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం వర్ధన్నపేట మండలంలోని వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఫోర్త్ ఎస్టేట్ గా వ్యవహరించే మీడియా ప్రజల సమస్యలతో పాటు ప్రభుత్వ లోపాలను ఎత్తి చూపుతుందని అలాంటి వాటిని సానుకూలంగా స్వీకరించి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని సూచించారు. సాక్షి మీడియా వచ్చిన తరువాత బడుగు బలహీన వర్గాల గొంతు పెద్ద ఎత్తున వినిపిస్తుందని అన్నారు. ఏపీ ప్రభుత్వం ఇష్టానుసారంగా కేసులు నమోదు చేస్తాననడం సరికాదు మీడియాలో కేవలం పాలక పక్షం వార్తలే కాకుండా ప్రతిపక్షం వార్తలు కూడా వస్తాయి ప్రతిపక్షాల వార్తలు రాసినందుకు సాక్షి మీడియాపై కేసులు నమోదు చేయడమంటే జర్నలిజంపై నేరుగా దాడి చేయడమేనని ప్రశ్నించారు ఇప్పటికైనా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము సాక్షి ఎడిటర్ జర్నలిస్టుల పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఉపసవరించుకునే విధంగా ప్రతిపక్ష పార్టీలు. ప్రజాసంఘాలు మేధావులు అన్ని వర్గాల ప్రజలు ముక్తకంఠంతో ఖండించాలని వారు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా కో కన్వీనర్ జంగిలి భాస్కర్ వరంగల్ బీసీ నాయకులు. ఆర్ కొమురయ్య పాల్గొన్నారు

# సిద్దు ని అభినందించిన ఉపాధ్యాయ బృందం



**ఐనవోలు/సెప్టెంబర్18(జర్నలిస్ట్ వార్త):** హన్మకొండ జిల్లా టీం కి ఎంపిక అయినా క్రీడాకారుడు సందీప్ ని గురువారం ఐనవోలు బాలుర పాఠశాల ప్రిన్సిపాల్ తిరునగిరి శ్రీలత, ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో మహాత్మ జ్యోతి బాపూలె ఐనవోలు బాలుర పాఠశాల క్రీడాకారుడు సిద్దు ఎంపికైనద్దుకు సంతోషంగా ఉందన్నారు. 19వ తేదీ నుండి 23వ తేదీ వరకు జరిగే క్యాంపు లో పాల్గొని ఈ నెల 25 నుండి 28 వరకు నిజామాబాద్ జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొంటారని తెలిపారు.

# వామనరావు దంపతుల హత్య కేసు

## మంథని కోర్టులో సమాచారం తీసుకున్న సిబిఐ

**హైదరాబాద్,సెప్టెంబర్18(జర్నలిస్ట్ వార్త):** రాష్ట్రంలో తీవ్ర సంచలనం సృష్టించిన అడ్వకేట్ వామన్ రావు దంపతుల హత్య కేసులో సిబిఐ విచారణ ప్రారంభమైంది. వామన్ రావు దంపతుల హత్య కేసుకు సంబంధించిన విచారణ నిమిత్తం గురువారం సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ అధికారులు మంథని కోర్టులో ప్రభుత్వ సమాచారాన్ని తీసుకున్నారు. అంతేకాకుండా వామన్ రావు స్వగ్రామమైన గుంజపడుగు వెళ్లి వివరాలను సేకరించారు. హైకోర్టు న్యాయవాదులు గట్టు వామన్‌రావు దంపతుల హత్య కేసులో ఏడుగురు నిందితులు బెయిల్‌పై ఉన్నారు. వామన్‌రావు దంపతుల హత్య కేసులో మాజీ ఎమ్మెల్యే హస్తం ఉందని తండ్రి కిషన్‌రావు ఆరోపణల నేపథ్యంలో సిబిఐ అధికారులు విచారణ ప్రారంభించారు. అనంతరం మంథని కోర్టు ప్రాంగణంలో వామన్ రావు తండ్రి కిషన్ రావు, తమ్ముడు చంద్రశేఖర్ నుంచి వివరాలను సిబిఐ అధికారులు సేకరించారు. హత్య జరిగిన ప్రదేశాన్ని పరిశీలించనున్నారు.

# కొడుకు పెళ్లి రిసిప్షన్ రద్దు చేసుకున్న ఎమ్మెల్యే

**రైతుల సంక్షేమంకోసం 2కోట్లు ఇవ్వాలని నిర్ణయం**

**సిఎం రేవంత్‌ను కలిసి చెక్ అందచేసిన బత్తుల లక్ష్మారెడ్డి**



**హైదరాబాద్,సెప్టెంబర్18(జర్నలిస్ట్ వార్త):** మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఉదారత చాటుకున్నారు. రైతుల సంక్షేమం కోసం రెండుకోట్లు విరాళంగా ఇచ్చారు. దీనిని చెక్కు రూపంలో సిఎం రేవంత్ రెడ్డికి అందించారు. తన నియోజకవర్గంలోని రైతుల కోసం ఖర్చు చేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వానికి మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి , ఆయన కుటుంబసభ్యులు విరాళం అందించారు. ఈ మేరకు సీఎం రేవంత్‌ను లక్ష్మారెడ్డి కలిసి రూ.2కోట్ల చెక్ అందజేశారు. లక్ష మంది రైతులకు ఒక్కో యూరియా బస్తా ఉచితంగా అందించాలని సీఎంను ఆయన కోరారు. ఇటీవల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కుమారుడు సాయి ప్రసన్న వివాహం జరిగింది. మిర్యాలగూడలో భారీ ఎత్తున రిసెప్షన్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే భావించారు. కానీ రిసెప్షన్‌ను రద్దు చేసుకుని ఆ డబ్బును రైతుల కోసం ఖర్చు చేసేందుకు ఆయన ముందుకు వచ్చారు. దీంతో వెంటనే సిఎంకు చెక్కును అందించారు. లక్ష్మారెడ్డి, ఆయన కుటుంబ సభ్యులను సీఎం అభినందించారు.